క్లుప్తంగా

15న చలో హైదరాబాద్

పెంట్లవెల్లి: విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15న చలో హైదరాబాద్ నిర్వహిస్తునట్లు సీఐటీయూ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రమోహన్ అన్నారు. సోమవారం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను మండలంలోని జటప్రోల్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజనీరింగ్, ఓఎస్‌లకు వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

అధ్యాపకుడికి సన్మానం



కల్వకుర్తి టౌన్: పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్న సైదులుకు మంగళవారం డాక్టరేట్ వరించింది. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ అజ్మీరా సిల్మానాయక్ మార్గనిర్దేశంలో 'నాగర్‌కర్నూల్ జిల్లా బంజార మౌఖిక కథలు' పై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టాను అందుకున్న సైదులును మంగళవారం కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మల్లేష్, తోటి లెక్చరర్లు, కళాశాల సిబ్బంది అతనిని కళాశాలలో శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.

నేడు డాక్ కమ్యూనిటీ కార్యక్రమం

కల్వకుర్తి టౌన్: తపాలాశాఖలో నిర్వహించే డాక్ కమ్యూనిటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు జడ్చర్ల సబ్‌డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న పోస్టాఫీస్ ఆవరణలో తపాలా సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని వివరించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో ఈనెల 13న మెగా రక్తదాన శిబిరాన్ని ద మిషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తునట్లు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్పీ మనోహర్ హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని వివరించారు.

అధ్యక్షుడిగా పరశురాము

కల్వకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని తాండ్రకు చెందిన పరశురామును నియమించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి పరశురాముకు నియామక పత్రాన్ని అందజేశారు.

విరాళం అందజేత

వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయానికి మంగళవారం దాతలు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మెండే రమేష్ రూ.30వేలు, గోరంట్ల జగన్ రూ.15 వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మల్లేష్‌యాదవ్, వెంకటేష్‌యాదవ్, శ్రీనుయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, రాములు తదితరులు ఉన్నారు.

ఎంపీడీఓకు వినతి

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్‌లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్‌గౌడ్ మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు.

ఆయిల్‌పాం తోటల పరిశీలన



పెద్దకొత్తపల్లి: కొల్లాపూర్ డివిజన్‌లో రైతులు సాగు చేసిన ఆయిల్‌పాం మొక్కలను జాగ్రత్తగా పోషించాలని కొల్లాపూర్ డివిజన్ హార్టికల్చర్ అధికారి లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని జొన్నలబొగుడ, చంద్రకల్, యాపట్ల గ్రామాలలో ఆయిల్‌పాం తోటలను పరిశీలించారు. కొత్తగా ఆయిల్‌పాం సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొక్కల పోషణకోసం రైతులకు డబ్బులు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలి

కల్వకుర్తి: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరిని క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, రమేష్, శ్రీను, చంద్రయ్య, రాంసాగర్, నర్సింహ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల నిరసన



తాడూరులో మాట్లాడుతున్న ఆర్ శ్రీనివాస్



వెల్దండలో

అచ్చంపేట రూరల్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి రెండో రోజుకు చేరింది. వారికి కాంగ్రెస్, సీపీఎం, వివిధ సంఘాల నాయకులు మద్దతు పలికారు. కార్యక్రమంలో నాయకులు దేశ్యానాయక్, శంకర్‌నాయక్, రామనాథం, పార్వతమ్మ, భారతి, శాంతమ్మ, మంజుల, పద్మ, సృజన, శ్రీదేవి, గంగమ్మ, రాజేందర్, రఘురాం, గౌరీశంకర్ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జానకమ్మ, ఆంజనేయులు, బాల్‌రెడ్డి, జయమ్మ, శోభ, శివలీల తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్: పట్టణంలో అంగన్‌వాడీ వర్కర్లు చేపట్టిన సమ్మె రెండో రోజు కొనసాగింది. సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మద్దతు తెలిపారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ల దీక్షకు సీపీఎం జిల్లా సహాయ కార్యదర్శులు దశరథం సంఘీభావం ప్రకటించారు.

తాడూరు: మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ల సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ శ్రీనివాస్ సందర్శించారు.

పెంట్లవెల్లి: మండలంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు నిరసన తెలిపారు.

తెలకపల్లి: అంగన్‌వాడీ టీచర్లకు సీఐటీయూ, సీపీఎం, ఏఐటీయూసీ, సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు.

చారకొండ: తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మంజులకు అంగన్‌వాడీ టీచర్లు పటు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సీఐటీయూ నాయకుడు బాలస్వామి పాల్గొన్నారు.

వెల్దండ: అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం అందించాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన నిరవధిక సమ్మెలో ఆమె మాట్లాడారు.

ఖాళీల భర్తీపై ప్రభుత్వం నిర్లక్ష్యం



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నిరుద్యోగ జేఏసీ నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో ఏర్పడిన ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని నిరుద్యోగ జేఏసీ నాయకులు సంజయ్, ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుంచి డీఎస్సీ వేయకుండా ప్రభుత్వం కాలక్షేపం చేసిందన్నారు. రాష్ట్రంలో 13500 పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని అసెంబ్లీలో ప్రకటించిన సీఎం కేసీఆర్ కేవలం 5089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పోస్టులు పెంచి మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు సురేష్, సిరీష, కృష్ణవేణి, పావని, గోవర్ధన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటం

కొల్లాపూర్: ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి మాదిగ అన్నారు. వర్గీకరణ సాధన కోసం కొల్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలేదీక్షలు రెండో రోజు కొనసాగాయి. పార్లమెంట్ సమావేశాలు ముగిసేవరకు దీక్షలు కొనసాగిస్తామని వెల్లడించారు. పుట్టపాగ రాము, నాగరాజు, కురుమయ్య తదితరులున్నారు.

రిలే నిరహార దీక్ష

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్, ఎంపీఎస్సీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్ష చేపట్టారు. దశరథ, కాశీం, శ్రీనివాస్, నాగయ్య, చంటి, తరుణ్, మహేష్, జనార్ధన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

గద్దె దించేవరకు పోరాడుతాం



తాడూరు: రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాడుతామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దిలీపాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. అనంతరం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు సంఘీభావం తెలిపారు. వారికి ఆర్థిక సహాయంగా రూ.5 వేలు అందజేశారు. వెంకట్‌నారాయణ, లోహిత్‌రెడ్డి, సుదర్శన్, తిరుపతిరెడ్డి, వెంకటరాములుగౌడ్, యాదగిరి, జాకీర్‌హుస్సేన్ ఉన్నారు.

ఎల్లేని దీక్షకు సంఘీభావం

కొల్లాపూర్: నియోజకవర్గంలో మామిడి ప్రాసెసింగ్ సెంటర్, మార్కెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు చేపట్టిన 48 గంటల నిరసన దీక్ష రెండో రోజు కొనసాగింది. మంగళవారం ఎల్లేని దీక్షకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ దిలీపాచారితో పాటు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. శేఖర్‌గౌడ్, రోజారమణి, కేతూరి నారాయణ, శ్రీనివాస్‌యాదవ్, అన్వేష్, కడ్తాల కృష్ణ, ఖలీల్, శ్రీధర్‌రెడ్డి, పదిర భీమేష్, రాకేష్, కాశీపురం మహేష్, కల్పనారెడ్డి తదితరులున్నారు.

పోటీతత్వంలో నైపుణ్యం అవసరం



బిజినేపల్లి: ప్రస్తుత పోటీతత్వ సమాజంలో విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలని మాజీ డిప్యూటీ ఢిల్లీ స్పెషల్ పోలీస్ అమరనారాయణ చౌదరి అన్నారు. మంగళవారం పాలెం వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నైపుణ్యంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రణాళికాబద్ధంగా చదువుకొని లక్ష్యాన్ని సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యారాణి, అధ్యాపకులు కృష్ణయ్య, డా.నాగరాజు, సుష్మ, శివ, రామకృష్ణ, స్వప్న, రాధాకుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి



బిజినేపల్లి: ఆరునెలల్లో మార్కండేయ ఎత్తిపోతల పథకం పూర్తికాకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో నాగం జనార్దన్‌రెడ్డి తరుపున ప్రచారం చేస్తానన్నా వాగ్దానాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ నాయకుడు నాగం శశిధర్‌రెడ్డి కోరారు. మంగళవారం మార్కండేయ ఎత్తిపోతల పథకంలో నిర్మించిన రిజర్వాయర్ కట్టను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ కట్ట పనులు నాసిరకంగా చేపట్టడంతో పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. కార్యక్రమంలో మిద్దె రాములు, పాషా, పాండు, వాల్యానాయక్, తిరుపతయ్య, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు



అచ్చంపేట రూరల్: పట్టణంలోని టీచర్స్‌కాలనీలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలు మంగళవారంతో ముగిశాయి. చివరిరోజు ప్రధాన రహదారి గుండా ప్రబోధ సేవాసమితి, త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో కృష్ణుడి ప్రతిమను కోలాటాలు, భజనలు చేస్తూ అంగరంగ వైభవంగా ఊరేగించారు. ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసీరాం, కమిటి అధ్యక్షుడు సాయిశంకర్, మనోహర్, నీరంజన్, వరుణ్, రమాదేవి, సుష్మ, రవి, నీరజ పాల్గొన్నారు.

ఆత్మహత్యలకు పాల్పడొద్దు

అచ్చంపేట రూరల్: మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడవద్దని, జీవితం చాలా విలువైందని సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భూపాల్, ఉప మలేరియాధికారి అశోక్‌ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం, సీహెచ్ఓ సుగుణాభాయి, నారాయణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే తెలంగాణ విమోచనం

కొల్లాపూర్: కమ్యూనిస్టులతోనే తెలంగాణ విమోచనం సాధ్యమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్‌నర్సింహ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ సాయిధ పోరాట 75 వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిధ పోరాటంలో పాల్గొన్న కొల్లాపూర్ వాసుల చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు, ఎస్ఎండీ ఫయాజ్, తుమ్మల శివుడు, ఇందిరమ్మ, కురుమయ్య, కిరణ్‌కుమార్, లక్ష్మీపతి, యూసుఫ్ తదితరులున్నారు.

స్థాయికి మించి మాట్లాడొద్దు



లింగాల: మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ స్థాయికి మించి మాట్లాడడం మానుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కేటీ తిర్పతయ్య హితవు పలికారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుపై శ్రీనివాస్‌రాథోడ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో సింగిల్ చైర్మన్, వైస్ చైర్మన్ హన్మంతరెడ్డి, వెంకటగిరి, సర్పంచ్ కోనేటి తిర్పతయ్య, నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

అమ్రాబాద్: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట 15 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. సర్పంచ్ శారద, తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ రవూఫ్, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, శ్రీనివాసులు, రాజారాంగౌడ్, జావేద్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

కొల్లాపూర్: పట్టణంలో హార్టికల్చర్ పాల్‌టెక్నిక్ విద్యార్థులకు మంగళవారం ఓరియెంటేషన్ క్లాసులు నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ డిప్లొమా కోర్సుల గురించి అవగాహన కల్పించారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ ఉద్యాన రంగంలో కొత్త ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

తాడూరు: మండలంలోని మేడిపూర్‌లో హైమాస్ట్ లైట్లను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విండో ఉపాధ్యక్షుడు మల్లేపల్లి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చొరవతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.


యువకుడి అదృశ్యం

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన బైయ్యల బుగ్గస్వామి(19) అదృశ్యమైన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం ఈ నెల 7వ తేదీని బగ్గస్వామి ఉద్యోగం కోసం హైదరాబాద్ వెళ్లాడు. వెళ్లిన రోజు నుంచి ఫోన్ స్విచ్‌ఆఫ్ కావడంతో బాధిత కుటుంబసభ్యులు బంధువులకు సమాచారం ఇచ్చారు. ఎంతకీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో యువకుడి తండ్రి వెంకటస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

విజయవంతం చేద్దాం

తెలకపల్లి: మండలంలో వీరహనుమాన్ శౌర్య జాగరణ యాత్రను విజయవంతం చేద్దామని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శివయ్యగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని యోగాభవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలస్వామి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

బీజేపీ జెండాల ఏర్పాటుపై అభ్యంతరం



అచ్చంపేట రూరల్: హుజూర్‌నగర్ ఎమ్మెల్యే, బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ ఈ నెల 13న అచ్చంపేటకు రానున్నారు. ఈ క్రమంలో బీజేపీ నాయకులు పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీజేపీ జెండాలు, తోరణాలు కట్టారు. అంబేడ్కర్, దళిత సంఘాల నాయకులు జెండాలు, తోరణాలు తొలగించాలని అభ్యంతరం చెప్పడంతో వారి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు కలుగజేసుకుని ఇరు వర్గాలను అక్కడి నుండి పంపించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవని సతీష్‌మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు దళితుల మధ్య చిచ్చుపెట్టేందుకు యత్నించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశం

హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ బుధవారం అచ్చంపేటకు రానున్నారని బీజేపీ నియోజకవర్గ నాయకుడు శ్రీకాంత్‌బీమా తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఓ ఫక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు



బంతి తోటను పరిశీలిస్తున్న సుమలత, భానుశ్రీ

బిజినేపల్లి: పత్తి, మొక్కజొన్న, వరి, బంతి, కూరగాయల పంటలలో తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలని పాలెం వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొపెసర్ డా.సుమలత అన్నారు. మంగళవారం వ్యవసాయ కళాశాల దత్తత గ్రామం గంగారంలోని రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. మిరపలో వడలు తెగులు, పత్తిలో రసం పీల్చే పురుగు, వడలు తెగులు, బంతిలో సూడోమోనాస్ జీవ శిలింద్రం ద్వారా వ్యాపించే తెగులు ఉన్నట్లు గుర్తించారు. నివారణకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అసిస్టెంట్ ప్రో. భానుశ్రీ, రైతులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న ఎం శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు ఎం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కిసాన్ మోర్చా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు చట్టాలను ఉపసంహరించుకున్న సందర్భంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. రైతులపై పెట్టిన క్రిమినల్ కేసులను ఎత్తివేయాలని కోరారు. స్వామినాథం కమిటీ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణాజి, బాల్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినం



అచ్చంపేటలో రక్తదానం చేసిన వారిని అభినందిస్తున్న వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదినాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 103 మంది రక్తదానం చేశారు. అనంతరం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కార్మికులకు అన్నదానం చేశారు. నాయకులు గోపాల్‌రెడ్డి, వై. శ్రీనివాసులు, అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం పాల్గొన్నారు.

చారకొండ: అచ్చంపేటలో నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన వేడుకలకు మండల కేంద్రం నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వంశీకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాల్‌రాం గౌడ్, వెంకట్ గౌడ్, గణేష్, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

మన్ననూర్: గ్రామంతో పాటు వెంకటేశ్వర్లబావి, మాచారం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.

మహాగర్జన సభను విజయవంతం చేయాలి



తాడూరులో కరపత్రాలను విడుదల చేస్తున్న మాలమహానాడు నాయకులు

తాడూరు: జిల్లా కేంద్రంలో ఈ నెల 15న నిర్వహించే మాలల మహాగర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి వెంకటేష్ అన్నారు. మండలంలోని శిర్సవాడలో నిర్వహించిన మాల మహానాడు కార్యకర్తల సమావేశంలో పాల్గొని మహాగర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వేషన్లు స్థానాలు కాకుండ ఎస్సీలకు జనరల్ స్థానాలలో 10 ఎమ్మెల్యే సీట్లు, 2 ఎంపీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు చింతరవి, మల్లేష్, మహేష్, చంద్రశేఖర్, మంచాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మాలలంతా ఐక్యం కావాలని మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతసత్తిర, ప్రధాన కార్యదర్శి గాజుల భాస్కర్ అన్నారు. మంగళవారం మాల మహానాడు సమావేశం నిర్వహించారు. వచ్చే నెలలో జిల్లా కేంద్రంలో నియోజకవర్గ మాలల సమావేశం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు మాల, మాదిగలను ఓటు బ్యాంక్‌గా వాడుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో భాస్కర్, మద్దెల చంటి, తుమ్మ రామకృష్ణ, నారాయణ, చరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి



కొల్లాపూర్: ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రి ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్యుడు జయచంద్రప్రసాద్ యాదవ్‌కు అందజేశారు.

ఒకరికి తీవ్రగాయాలు

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ గేట్ వద్ద హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇప్పపహడ్ గ్రామానికి చెందిన ఏకుల కిశోర్‌కు తీవ్రగాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం కిశోర్ పనినిమిత్తం హైదరాబాద్ వెళ్లి తిరుగుపయనంలో ఆర్టీసీ బస్సులో వస్తున్నాడు. పెద్దాపూర్ గేట్ వద్ద దిగి రోడ్డు దాటే క్రమంలో మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన రమేష్, జంగమ్మ భార్యభర్తలు ద్విచక్రవాహనంపై కల్వకుర్తి నుంచి ఆమనగల్ వెళ్తూ ప్రమాదవశాత్తు కిశోర్‌ను బైక్ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కిశోర్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వెల్దండ సమీపంలో యెన్నమ్స్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు.

అచ్చంపేట నుంచి కోడేరుకు బస్సు సౌకర్యం



బస్సును ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకటస్వామి

కోడేరు: అచ్చంపేట నుంచి కోడేరుకు ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో సర్పంచ్ వెంకటస్వామి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి బస్సును ప్రారంభించారు. అచ్చంపేట నుంచి ఉదయం 6.30 గంటలకు అంబట్‌పల్లి, మైసమ్మ, కారుపాముల, యాపట్ల, పెద్దకొత్తపల్లి, పస్పుల మీదుగా 8.30 గంటలకు కోడేరుకు చేరుకుంటుందని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి, ఆర్టీసీ ఎండీ సజ్జనర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.